


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 15 మే 2025 పేజీలు 8


### కాప్రా సర్కిల్ కార్యాలయంలో

# ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు...



- గం 10.30 దాటినా కనిపించని అధికారులు,సిబ్బంది
- లోపించిన సమయపాలన- పట్టించుకోని డిప్యూటీ కమిషనర్




కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వివిధ విభాగాల్లో అధికారులు సమయానికి రాక పోతుండటంతో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి.గత కొద్దిరోజులుగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటరీ, రెవెన్యూ విభాగాల అధికారులు సమయానికి రావడం లేదు. మిగతా 3లో



# చిన్నారుల భద్రత మన చేతుల్లోనే ఉంది



## సైబరాబాద్ పోలీసులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఇటీవల కాలంలో పార్క్ చేసిన వాహనాల్లోకి అనుకోకుండా వెళ్ళిన పిల్లలు ఊపిరాడక మృతి చెందుతున్న సంఘటనలు ఆందోళనకు కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి సైబరాబాద్ పోలీస్ వారు పౌరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే, విలువైన చిన్నారుల ప్రాణాలను రక్షించగలమని పోలీస్ శాఖ తెలిపింది. ఇందుకు సంబంధించిన కొన్ని సూచనలను పోలీసులు ప్రజలకు తెలిపారు.ముందుగా వాహనాన్ని లాక్ చేయకముందు వాహనంలో ఎవరైనా ఉన్నారా? అని పూర్తిగా తనిఖీ చేసుకోవాలి. ముందు, వెనుక సీట్లను గమనించి పరిశీలించుకోవాలి. అలాగే వాహనంలో లేదా వాహనం చుట్టుపక్కల పిల్లలను ఒంటరిగా వదిలివెళ్ళకూడదు. వాహన తాళాలను పిల్లలకు అందుబాటులో ఉంచకూడదు. అనుకోకుండా వాహనంలోకి వెళ్లి చిక్కుకుపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వాహనాలు ఆడుకునే ప్రదేశాలు కాదని, పిల్లలకు స్పష్టంగా అర్థమయ్యేలా తెలియజేయాలని కోరారు. వాహనాల్లో ఒంటరిగా ప్రవేశించరాదని వారికి అర్థమయ్యేలా వివరించి చెప్పాలని పోలీసులు తెలిపారు.వాహనాన్ని ఎప్పుడైనా లాక్ చేయేముందు మళ్లీ తనిఖీ చేయాలనీ, పిల్లలు లేదా పెంపుడు జంతువులు ఏమైనా లోపల ఉన్నాయో లేదో ఒకసారి పరిశీలించాలని తెలిపారు. వాహనం ఎక్కడ పార్క్ చేసినా (ఇంటి వద్ద అయినా సరే) తప్పకుండా లాక్ చేయాలి, తాళాలను పిల్లలకు అందుబాటులో ఉండకుండా భద్రపరచాలని తెలిపారు. "రియర్ సీట్ రిమైండర్", "చైల్డ్ డిటెక్షన్ అలర్ట్" వంటి భద్రతా పరికరాలను వాహనాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాహనాల విండోలకు బ్లాక్ ఫిల్ములు లేదా అధిక టింటింగ్ ఉపయోగించకూడదని, వాహనంలో ఎవరైనా ఉంటే గుర్తించలేని ప్రమాదం ఉందని తెలిపారు.వాహనం వాడకంలో లేకపోయినప్పటికీ డోర్లు, విండోలను పూర్తిగా మూసి లాక్ చేయాలి. పిల్లలు కనిపించకుండా పోతే వాహనాల్లో, సమీప వాహనాల్లో పరిశీలించాలన్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నపుడు పార్క్ చేసిన వాహనాల చుట్టూ పిల్లలు ఆడుకుంటే తక్షణం జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని.. చిన్నారుల భద్రత మన చేతుల్లోనే ఉందని ప్రజా ప్రయోజనార్థం సైబరాబాద్ పోలీసులు పేర్కొన్నారు.

హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ జీఎస్ఐ సమీపంలోని హరిణి వనస్థలి వాకింగ్ పార్క్ లో వీధి కుక్కపిల్లలను దత్తత తీసుకొని సంరక్షించే విధానంపై వెటర్నరీ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి వాకింగ్ అసోసియేషన్ సభ్యులు మరియు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేట్ మాట్లాడుతూ... మిగతా 3లో




# వీధి కుక్కపిల్లల సంరక్షణపై అవగాహన

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని కమ్మెట ఎక్స్ రోడ్డులో ఆదిగురువు శ్రీదక్షిణామూర్తి నూతన మందిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ సాహితివేత్త భాస్కరయోగి, పాండురంగంగౌడ్, సేవాసమాక్య జాతీయ అధ్యక్షులు దయానందం నాగుల వెంకటేశం, మద్దుల వెంకట్‌రెడ్డి, శంకర్, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఈదురుగాలులతో భారీ వర్షం

### -పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృతి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) : చేవెళ్ల పరిసర ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి కాగా సాయంత్రానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. పామెన గ్రామంలో పిడుగు పడి సదానందం రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతి చెందాయి. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెనలో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో పాటు పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## కొత్వాల్ గూడ రోడ్డు బాగోలేక యువకుడు మృతి



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 14) : మే 3న చేవెళ్ల నరేందర్, చెరకుల అజయ్ ని బైక్ పై తీసుకోని కొత్వల్గుడా నుండి శంషాబాద్ బయలుదేరాడు కొత్వల్గుడా రోడ్ పాడవడం వల్ల బైక్ స్లిప్ అయ్ పక్కన ఉన్న స్థంబానీ డికోటారు. వెంటనే స్థానికులు శంషాబాద్ హాస్పిటల్ కి టార్లించారు. 2 రోజుల తరువాత అజయ్ కి సీరియస్గా ఉండడం తో కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. 10రోజుల పాటు చికిత్స పొందుతు నిన్న నైట్ మరణించాడు. తల్లీ తండ్రులు చేర్కుల అంజయ్య, సరిత లు కన్నీరు మునిరు అయ్యారు. ఉన్న ఒక్క కొడుకుని రోడ్ పొట్టన పెటకుంది అని రోదిస్తున్నారు. మున్సిపల్ ఆఫీస్ లో అన్ని సార్లు ఫిర్యాదు చేసిన పాటించుకోలేదు నిధులు విడుదల అయినా రోడ్ పనులు జరగడం లేదు ముదిరాజ్ సంగం అధ్యక్షులు గంధం రవీందర్ ముదిరాజ్ 5000 రూపాయలు, మరియు శంషాబాద్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఉప్పధ్యక్షులు వెంకటాపురం పూర్ణ చంద్ర ముదిరాజ్ 5000 రూపాయలు, ఆర్థిక సహాయం ఆంధ చేసారు, పూర్ణ చంద్ర మాట్లా డుతూ... వెంటనే రోడ్ పనులు ప్రారంపించాలి మళ్ళీ ఇలాంటి హాని ఇంకొరికి కావొద్దని అన్నారు. ఇందులో మాజీ ఉప్ప సర్పంచ్ పత్తి నర్సింగ్ రావు చేవెళ్ల రాజేష్, సందీప్, రోహిత్ చారి జఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామరాతీ దేవిల ప్రత్యేక పూజలో శ్రీరాములు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 14): కందుకూరు మండలం కొలన్‌గూడలో శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామి కామారాతి దేవి కళ్యాణంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, హిందూ సాంప్రదాయాలను కార్యక్రమాలు ప్రజల ఐక్యత, సంస్కృతును పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో పెద్ద కురుమ బండ శ్రీనివాస్, శెల్వోజీ రాసూరి కిరణ్, బండ వేణు, గొరికల బీరప్ప, గౌర శ్రీశైలం, కర్రె యాదయ్య, శ్రీశైలం, వేణు, కుమార్,శ్రీకాంత్, శ్రీనివాస్, యాదయ్య, జగన్, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్,ఏకుల మల్లేష్, తొంట కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమమై నింగ్‌లపై చర్యలు తీసుకోవాలి

### ★ఆర్డీవోకు వినతిపత్రం అందించిన ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 14): ప్రభుత్వ ఆదాయానికి గండి గొడుతున్న అక్రమ మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో జగదీశ్వర్‌రె డ్డికి గ్రామ యువకుడు ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరు మైనింగ్ అని, కొంద మంది ప్రైవేట్ వ్యక్తులు కోట్ల విలువ చేసే ఖనిజ వనరులను తప్పుకుంటూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారని అన్నారు. కందుకూరు మండలం కటికపల్లిలో ఉన్న ఆర్టీఫిషియల్ సాండ్,గోల్డ్ ర్యాక్ మైనింగ్‌లపై ఫెనాల్టీ పడిందని తెలిపారు. ఇంకా వెలుగు చూడని అక్రమ మైనింగ్‌ల చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ మైనింగ్‌లను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాలని ఆయన కోరారు.

## పేకాట స్థావరాలపై దాడులు

### -8మందిపై కేసులు, 8సెల్‌ఫోన్లు, కారు స్వాదీనం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) : పేకాట రాయుళ్ల స్థావరాలపై రాజేంద్రనగర్ ఎస్‌వోటి పోలీసులు దాడులు నిర్వహించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి రెవెన్యూపరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్న 8మందిని ఎస్‌వోటి పోలీసులు రాజేంద్రనగర్ సీఐ అంజయ్య, ఎస్సైలు రవికుమార్, రాజశేఖర్‌రెడ్డిలు దాడులు చేపట్టి వారిని పట్టుకున్నారు. వారి నుంచి రూ.2లక్షల41వేలపై చిలుకు చేతులు మారినట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారి నుంచి 8సెల్‌ఫోన్లు, ఒక కారు స్వాదీనం చేసుకున్నారు. పేకాటలో పట్టుబడిన వారిని ఎస్‌వోటి పోలీసులు చేవెళ్ల పోలీసులకు అప్పగించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీబీఐలో ఉద్యోగం సాధించిన అభ్యర్థికి అభినందన



హయత్ నగర్, మేజర్ న్యూస్ః సీబీఐలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైన అభ్యర్థిని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, మిర్యాల గూడకు చెందిన సన్నిధి కోటయ్య సునీత దంపతుల కూతరు సౌమ్యశ్రీ సీబీఐ అధికారిగా ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్, మహిళ విభాగం అధ్యక్షురాలు చందా భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మంజుల నలిని, తులసి, స్వాతి, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

## బాధితుడికి పరామర్శ





హయత్ నగర్, మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు అందే రాంబాబు ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి చికిత్స పొంది ఇంటికి చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సోమవారం రాత్రి హయత్ నగర్ లోని వీరన్న గుట్టలోని రాంబాబు ఇంటికి వచ్చి పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడ పారంద స్వామి, దళిత బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎర్ర రవీందర్, కాలనీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, రవి, కోటయ్య, జంగయ్య, వెంకన్న ఆధ్వర్యంలో మందకృష్ణను ఘనంగా సన్మానించారు.

## సూరారం పీఎస్‌ను తనిఖీ చేసిన సీపీ అవినాష్ మహంతి



కొంపల్లి, మేజర్ న్యూస్ః సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఐపీఎస్ బుధవారం సాయంత్రం సూరారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి ఎస్‌హెచ్‌ఓ ఎస్. భరత్ కుమార్ ను అడిగి తెలుసుకుని త్వరగా వాటి విచారణ పూర్తి చేయాలని సీపీ ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్ నందు సిబ్బంది పని తీరుని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్, మేడ్చల్ ఏడీసీపీ పురుషోత్తం, మేడ్చల్ ఏసీపీ సీహెచ్. శంకర్ రెడ్డి, డీఐ సతీష్, సూరారం పీఎస్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సుధీర్ బాబును సన్మానించిన షేక్ జహంగీర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 14):మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలంలో ఏర్పాటు అవుతున్న ఫీచర్ సిటీ పనులను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సంబంధించిన జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పార్టీ కార్యకర్తలు.

## కాప్రా సర్కిల్ కార్యాలయంలో

# ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు....

**మొదటిపేజీ తరువాయి...** ప్రజావాణి నిర్వహించిన రోజు మాత్రం వ తప్పదన్నట్లుగా మొక్కుబడిగా ఇద్దరో,ముగ్గురో అధికారులు వచ్చి కుర్చుంటున్నారు.అధికారులు ఎప్పుడు వస్తున్నారో...పోతున్నారో...అసలు వస్తున్నారో లేదో కూడా సమాచారం ఉండటం లేదని వివిధ కాలనీల ప్రజలు వాపోతున్నారు. అధికారులు సర్కిల్ కార్యాలయంలో ఉంటేతమ సమస్యలను వారికి చెప్పుకునే వారమని, ఇప్పుడు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని సర్కిల్ కార్యాలయానికి వచ్చి నిరాశగా తమ ఇళ్లకు తిరిగి వెళుతున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ఇప్పటికి మూమెంట్ రిజిస్టర్ అనేది ఉందా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఇక్కడ అధికారులు ఆడింది ఆట పాడింది పాటగా మారింది.

కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఉద్యోగుల విధి నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణలు వినవస్తున్నాయి.ముఖ్యంగా కాప్రా సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో అక్రమ నిర్మాణాలు ఊపందుకు న్నాయి. వీటిని నియంత్రిం చాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు జాడ లేక పోవడంతో పరిష్కారంపై నిర్ణయం తీసుకునే వారు లేక, ఆయా విభాగాలకు సంబంధించి సరైన సమాదానం ఇచ్చేవారు లేక ఫిర్యాదుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగుల సమయపాలన గాడి తప్పి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.ఉదయం10.30 గంటలు దాటినా అధికారులు కార్యాలయానికి రావడం లేదు.అయితేఅందరిని దారిలో పెట్టే బాస్ జాడ లేక పోతే, పరిస్థితి మారేది ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీంతో ఆయా శాఖల అధికారులు అంతా మా ఇష్టం అనే దోరణిలోవ్యవహరిస్తున్నారు.చాలామంది అధికారులు సమయపాలన పాటించడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఇకనైనా విధులు నిర్లక్ష్యం వహించిన అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని కాప్రా సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.



### అధికారులు చర్యలు తీసుకోవాలి

**సంఘ సేవకుడు గగన్ కుమార్**

కాప్రా సర్కిల్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండటం లేదు. 10 గంటలలోపే విధులకు హాజరు కావాల్సిన అధికారులు , 10.30 దాటినా రావడం లేదు. సమస్యలు చెప్పుకుందామని వస్తే ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి, సమయపాలన పాటించని అధికారులను గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలి.

## వ్యభిచార ముఠాను అరెస్ట్

హయత్ నగర్, మేజర్ న్యూస్: వ్యభిచార ముఠాను ఎస్ఓటి టీం అరెస్ట్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం.. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సహబావన అపార్ట్మెంట్ సింగిల్ బెడ్ రూమ్ లలో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను, విటులను ఎస్ఓటి పోలీసులు అరెస్టు చేసి నాగోల్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. గతంలో కూడా ఈ సింగిల్ బెడ్ రూంలో ఎన్నో మార్లు వ్యభిచార గృహాలు నడుపుతున్న వారిపై పోలీసులు దాడి చేశారని, అయినా వారి తీరు మారడం లేదని ఇక్కడ సమీపంలో నివసిస్తున్న వారికి చాలా ఇబ్బందిగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధి కారులు ఇలాంటి ముఠాలపై కఠిన చర్యలు తీసుకొని తమ కాలనీని కాపాడాలని కోరుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGAREDDY DISTRICT AT HAYATHNAGAR
IN
O.S.No. 385 OF 2025

Between:
1. Smt. Anjali Bai, W/o Late Sri. V. Surender, Age: 73 years, occ: Home maker, R/o H.No.109, Aparnacyber zone, Kanchi Road, Nallgandla, Hyderabad, 500019. 2. Smt. Venninti Sravanthi, W/o Yerram Sesha Narayana, age 41 years, occ House wife, R/o Flat No.707, 7th floor, E Block, Aparna Cyberzone, Nallagandla, Lingampalli, Rangareddy District, 500019. ..Plaintiffs
AND
1. Mandal Revenue Officer, Abdullapur met, Rangareddy District, Telangana.
2. All Concerned. ..Defendants
To,
ALL CONCERNED

Take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs of deceased Late V. Surender S/o V.Veereshalingam who died on 23-06-2010 with respect to suit schedule property described belowand the suit stands posted to 17-06-2025. If any person or persons having any Objections or Claims they may appear before the above court on 17-06-2025 at 10:30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SUIT SCHEDULE PROPERTY

All that the piece and parcel of open land bearing Plot No.201, admeasuring 202 Sq.yards or 168.88 Sq.Mts, in Sy.No. 118 of Munuganoor Village and Gram Panchayath, Hayathnagar Revenue Mandal, Rangareddy District and Registration in the office of Sub - Registrar, Hyderabad East, presently Abdullapurment Mandal.;

(BY ORDER OF THE COURT)
P.V.YADAGIRI SHARMA
ADVOCATE
Phone: 9010686000/9505686000
(COUNSEL FOR THE PLAINTIFFS)

# వీధి కుక్కపిల్లల సంరక్షణపై అవగాహన







**మొదటిపేజీ తరువాయి...** వీధి కుక్కపిల్లలను దత్తతగా వాక్సినేషన్ ఇచ్చి పంపిణీ చేశారు. వీధి కుక్కలను ఏ రకంగా సంరక్షించాలి, పాదాచారులకు అవి కరవకుండా ఏ రకంగా మనకు అనుగుణంగా మలుచుకోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వీధి కుక్కలు పునరుత్పత్తి కాకుండా జనన నియంత్రణ సెంటర్ పత్తుల్లాగూడలో ఉందని, అందులో యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ రంజిత్, డాక్టర్ రవిచందర్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### హనుమాన్ జయంతి వేడుకలకు కె.యం. ప్రతాప్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హనుమాన్ భక్తి భక్తమండలి సభ్యులు బుధవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ని కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మహొత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ని, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ లను కోరారు.

### మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలి : సిఐటియు




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాదు నగరంలోని పివిఆర్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లో పనిచేస్తున్నారు పట్ల పివిఆర్ యజమాన్యం హెచ్ఆర్ మేనేజర్ వ్యవహరిస్తున్న తీరు అభ్యంతర కరంగా ఉందని మహిళా ఉద్యోగులకు రక్షణ కరువైందని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని మహిళా కార్మికులకు రక్షణతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎం వెంకటేష్ సిఐటియు నగర కార్యదర్శి డిమాండ్ చేశారు

పివిఆర్ సినిమా కార్మికుల అక్రమ అరెస్టులు యజమాన్యం మొండివైఖరిని నిరసిస్తూ గోల్కొండ చౌరస్తాలో రికార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ వెంకటేష్ పి మల్లేష్ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మారన్న రాష్ట్ర కార్యదర్శి అరుణ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కమలాకర్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజు భరత్ కార్మికులు హోర తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S.No.1619 OF 2025**

Between:
**Smt. B. LAKSHMAMMA,**
and others ...PLAINTIFFS
**AND**
**THE TAHSILDAR, SAIDABAD MANDAL, HYDERABAD**
& **All Concerned**
... DEFENDANTS
To,
**ALL CONCERNED**

**NOTICE**

Please take notice that the Plaintiffs had filed a Suit for declaration declaring the Plaintiffs as Legal Heirs of deceased Late B. Ram Jyothi @ Beri Ram Jyothi, who died on 13.01.2025 against Defendants therein. Upon hearing the Hon'ble Court had issued Summons to the Defendant and the above case is posted on **10.06.2025** to receive any objections of persons opposing. If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble Court on **10.06.2025** at 10:30 A.M either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this NOTICE,

**// BY ORDER OF THE COURT //**
**J. GOVARDHAN REDDY,**
**MD RAHEEM,** Advocate (s)
#104, Monte Cristo Apartments, Vayupuri, Sainikpuri, Secunderabad-94.
**+91- 9966789999**

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR
O.S.No. 259 of 2025

Between:-
C.Thirupathi Rao And 2 Others ...Plaintiffs
And
1 The Mandal Revenue Officer/ Tahsildar, Abdullapurmet Mandal, R.R.District. 2 The Manager. State Bank of India. RACPC. Dllsukhnagar. R.R.District ..Defendants
3. All Concerned
To
D-3 ALL CONCERNED

Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of deceased Smt.Chitukuri Vanaja of her person and property (Schedule of Property) and the suit is stands posted to 12/06/2025. If any person or persons having any Objections or Claims they may appear before the above Court on 12/06/2025 at 10.30 a.m. either in person or through an Advocate. failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the House bearing Plot No.18, consisting of Ground + First Floor, totally admeasuring 150 Sq.yards. in Sy.No.246/AA, situated at Injapur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District and bounded by: NORTH:Plot No.19 SOUTH:Plot No.17, EAST:30' feet wide Road, WEST:Plot No.23

(BY ORDER OF COURT)
Sd/- (K.Mohan Reddy) Advocate.
Hyd. Counsel for the Plaintiffs

# ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 4 వ బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడాలో గల శ్రీ అలర్ మేల్ మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి వార్ల దేవస్థానం సముదాయం లో జరిగిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి చతుర్ద(4వ) వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉట్ల కృష్ణ, నరసింహ యాదవ్, ఉట్ల దశరథ్, రాధ కృష్ణ యాదవ్,మాధవి, రమేష్,మణిరత్నం, ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులకు బానిసలుగా మారే అవకాశం ఉందని అందుకోసం తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెలో వలస కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత చట్టాలలో వలస కార్మికులకు రక్షణ చట్టంగా ఉందని వారి సంక్షేమ పథకాల వారికి అమలు చేయాలి కానీ, నేడు వలస కార్మికులకు సంక్షేమ పథకాలు అందక చాలా దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని, వారు చేసిన కష్టం ఇంటి అద్దెలకు సరిపోవడం లేదని కావున వలస కార్మికులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి పాలకులు అనుసరిస్తున్న విధానాలతో ప్రజల సంపదమొత్తం మూడు శాతం జనంలో 70 శాతం మంది సంపద పోగైందని పైగా వారికే ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నారన్నారు. ఆ మూడు శాతం ప్రజలపై అదనపు పన్నులు వేసి పేదలుగా ఉన్న 50 శాతం ప్రజలకు రాయితీలు అందజేయాలని,విద్యా, వైద్యం ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. నేడు విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని కావున ప్రజలందరికి ఉచిత విద్య, వైద్యం సౌకర్యం కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికుల ప్రయోజనకరంగా ఉన్న చట్టాలన్నింటిని అమలు చేయాలని ఈ సందర్భంగా భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ఆలేటి ఎల్లయ్య, చింతపల్లి కృష్ణయ్య, సుధీర్, దయానంద్, రాజ్‌కుమార్, దిగంబర్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# సూర వారి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సామాజిక కార్యకర్త చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బుధవారం జరిగిన సూర నగేష్ ప్రథమ పుత్రుడు రాజ్‌కుమార్ మాధవి ల పెళ్లి వేడుకల్లో సామాజిక కార్యకర్త, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వేడుకల్లో యాదగిరి, గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయ దుందుభి మోగించిన వికాస్ ది కాన్సెప్ట్ స్కూలు విద్యార్థులు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : సీబీఎస్ఈ 10, 12వ తరగతి ఫలితాలలో వికాస్ ది కాన్సెప్ట్ స్కూలు విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించి విజయ దుందుభి మోగించారు. 10 వ తరగతి ఫలితాలలో కరణం పల్లవి, స్తుతి సేన్ గుప్త, అరణ్య జన 497/500 మార్కులతో మొదటి స్థానము, రేణుకుంట శ్రీ లాస్య 496/500 మార్కులతో ద్వితీయ స్థానము, ఘనశ్యామ్ రెడ్డి, బరతం కృష్ణ సాయి, దియా గుమ్మడి, విహాన్ త్యాగి 495/500 మార్కులతో తృతీయ స్థానము సాధించి తమ ప్రతిభను చాటారు. ఆంగ్లము, తెలుగు, హిందీ, ఫ్రెంచ్, సంస్కృతము, గణితము, సైన్స్, ఏఐ సబ్జెక్టులలో నూటికి నూరు మార్కులు సాధించారు. 12వ తరగతిలో అన్విత. ఎన్ ఎంపీసీ లో 480/500కి మార్కులు, అస్మిత ప్రామాణిక ఎం బైపీసీ లో 478/500 మార్కులు, లహరి. ఎ ఎంఇసిలో 476/500 మార్కులు, ఆరాధన. ఎన్ బైపీసీ లో 465/500 స్కోరుతో టాపర్లుగా నిలిచారు. టీ ఎస్-ఈఏపిసిఈటీ 2025 లో 141వ ర్యాంక్ సాధించినందుకు రిషబ్ గరాయ్ ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాడు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు, అధ్యాపక సిబ్బందికి ప్రిన్సిపాల్, యాజమాన్యము అభినందనలు తెలియజేశారు.

# ఆలయాల పునర్నిర్మాణ పనులు పరిశీలన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత అరుణోదయ కాలనీ రోడ్ నెంబర్ 6 లో చేపట్టిన పోచమ్మ, మైసమ్మ, భూలక్ష్మి అమ్మవార్ల ఆలయాల పునర్నిర్మాణ పనులను దేవాలయ కమిటీ చైర్మన్ బాబా యాదవ్ కమిటీ సభ్యులతో కలిసి బుధవారం పరిశీలించారు. 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో పునర్నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. పనులు త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకు వస్తామని, దేవాలయం పునర్నిర్మాణ పనులకు స్థానిక ప్రజలు, భక్తులు సహకరించాలని ఆయన కోరారు.

# క్రికెట్ టోర్నమెంట్ 16 నుండి...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లో ఈ నెల 16 -17 తేదీలలో డివిజన్ లోని కేవలం 14 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలకు అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ 2025 నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను బుధవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో లిబీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారులి బీజేపీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.

# ఇండియన్ ఆర్మీకి, ప్రభుత్వ రంగ సంస్థలకు 'ఏఐటీయూసీ' అభినందనలు




కాప్రా, మేజర్ న్యూస్: భారత దేశం కోసం ప్రాణాలర్పించిన, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడి విజయం సాధించిన ఇండియన్ ఆర్మీకి, ప్రభుత్వ రంగ సంస్థలకు బుధవారం ఏఐటీయూసీ ఈసీఐఎల్ కమిటీ అభినందనలు తెలియజేసింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జాతీయ నాయకులు వి.యస్.బోస్ మాట్లాడు తూ... పాకిస్థాన్ మద్దతుతో ఉగ్రవాదులు పహల్గాంలో చేసిన దాడికి బదులుగా పాకిస్థాన్ కు సరైన గుణపాఠం చెప్పటంలో మన ఇండియన్ ఆర్మీ ఘన విజయం సాధించిందన్నారు. దేశ భద్రతా వ్యవస్థలకు ఆయుధాలు తయారు చేసి అందించిన ప్రభుత్వ రంగ సంస్థలను అభినందించారు.. యుద్ధంలో శత్రువులను మట్టు పెట్టిన బ్రహ్మోస్, ఆకాశ్, సుక్కోయి మిస్సైల్స్ ను, మ యుద్ధ విమానాలను డెవలప్ తో పాటు పరికరాల తయారీలో కృషి చేసిన డి.ఆర్.డి.ఒ., బీ.డి.యల్., ఈ.సి.ఐ.యల్, బి.ఇ.యల్, హెచ్.ఎ.యల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల సేవలను, కృషిని కొనియాడారు. దేశ భద్రతకు మరియు దేశ ప్రజల అవసరాలకు సమర్థవంతమైన పరికరాలను తయారు చేయగల సామర్థ్యం మన ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రావు, దామోదర్ రెడ్డి, నరసింహరావు, ఎన్. నరసింహ, శ్రీ నారాయణ, మోహన్, జోషి, బాలక్రిష్ణ, వీ.టి.వర్లు పాల్గొన్నారు.



# పేద ప్రజల ఆరోగ్యభద్రతకు తోడ్పాటు సీఎం సహాయనిధి



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సహాయం అందిస్తుంది. పేద ప్రజల ఆరోగ్యభద్రతకు ఎంతో తోడ్పాటునిస్తుంది. 130 సుభాష్ నగర్ డివిజన్ ఎస్.ఆర్.నాయక్ నగర్ కాలనీకి చెందిన చిన్నారి డి. వశిష్ట (15) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చిన్నారి అనారోగ్య సమస్యపై చలించి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.10 లక్షల రూపాయల విలువ గల ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఆత్మబంధువు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషా చారి, అనిల్ కుమార్, విజయ్ కుమార్, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్ ఆంధ్ర బ్యాంకు వద్ద గల సెయింట్ థామస్ స్కూల్, షిర్డీ సాయి కాలనీ, యాదవ బస్తీలలో రూ 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం విష్ణుపు రి, కుమ్మరి బస్తీ, గీతానగర్ లలో వాటర్ వర్క్స్ అధికారులు, మెడికల్ ఆఫీసర్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా శాని టైజషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్పొరేట ర్, అధికారులను కోరారు. విష్ణుపురి ఎక్సటె న్షన్ లో నూతనంగా వేసిన పైప్ లైన్ లో నాణ్యత లోపించిందని దీనిపై విచారణ జరిపించాలని కార్పొరేటర్, అధికారులను కోరారు. తదుపరి కుమ్మరి బస్తీ లోని పవర్ రిపేర్ పనులను పరిశీలించారు. గీతానగర్ లో నూతన డ్రైనేజీ కోసం ప్రతిపాదనలను పంపించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్, ఏఈ నవీన్, ఏఎంఓహెచ్ మంజుల, ఏఈ తేజస్విని, రమే ష్,ప్రణయ్, మురళీగౌడ్, మాధవ్, అజయ్ జోషి, అచ్యుత్ కుమార్, సంతోష్, బాబు, సునీల్ యాదవ్, బక్క నాగరాజ్, జై కృష్ణ, రవి, దేవదాస్, అంజన్న, రాంచందర్, లక్ష్మణ్, సాయి, శ్రీకాంత్,బాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు తిప్పేస్తున్న కంపెనీల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి

## - ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్కిల్ హబ్ ద్వారా ప్యూరోపాల్ క్రియేషన్స్ %ఽ% ఐటీ సోలుషన్స్ కంపెనీ లో చేరిన సుమారు 200 మంది ఉద్యోగులు ఆ కంపెనీ బోర్డ్ తిప్పేయడంతో రోడ్డున పడ్డారని ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. నిరుద్యోగుల ఆశలను తమ అవకాశాలుగా మార్చుకుంటూ అందినకాడికి దోచుకుంటున్నారు కొందరు ప్రబుద్ధులన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను నిండా ముంచుతున్నారని, రూ. లక్షలు వసూలు చేస్తూ మోసం చేస్తున్న సంఘటనలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. వీటిని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, ఉద్యోగాల పేరుతో జరుగుతోన్న మోసాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అయన విజ్ఞప్తి చేసారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఉద్యోగాలకోసం ఒక్కొక్కరు సుమారు రెండు లక్షలు ఇచ్చి మోసపోయిన ప్యూరోపాల్ క్రియేషన్స్ %ఽ% ఐటీ సోలుషన్స్ కంపెనీ ఉద్యోగులు డాక్టర్ దిడ్డి సుధాకర్ కలసి న్యాయం చేయాలనీ వేడుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను నకిలీ సాఫ్ట్‌వేర్ కంపెనీలు నిలువునా మోసం చేస్తున్నాయని అన్నారు. ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అంటూ నిరుద్యోగులను ఆకర్షించి స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ




మోసపూరితంగా ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ లో ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ ఒక్కొక్కరి నుండి లాప్ టాప్, సెక్యూరిటీ డిపాజిట్ కింద రెండు లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు. చేరిన రెండు నెలలకే జీతాలు కూడా ఇవ్వకుండా ఆ కంపెనీ బోర్డ్ తిప్పేసిందని, దింతో దాదాపు 200 మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని చెప్పారు. ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ కంపెనీ మోసం పై గుచ్చి బౌలి పోలీస్ స్టేషన్ లో ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు చేస్తుందని, వారి డబ్బులు వారికీ ఇప్పించి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆప్ నేతలు విజయ్ ముల్లంగి, నర్సింగ్ యమునా గౌడ్, సుధారాణి, రమ్య గౌడ్, అజీజ్ భైగ్, మహమ్మద్ షాబాజ్, ఖాన్, ఎస్.ఎన్. రెడ్డి, సోహైల్, ఎహసాన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు కోడ్‌లను రద్దు చేయాలి : భూపాల్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సాగర్ రింగ్ రోడ్ చౌరస్తాలో మార్బుల్స్ హమాలి వలస కార్మికులతో ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. 4 లేబర్ కోడ్స్ ల తో కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. ఈనెల 20న జరిగే సమ్మెలో వలస కార్మికులందరూ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత చట్టాలలో వలస కార్మికులకు రక్షణ చట్టంగా ఉందని వారి సంక్షేమ పథకాల వారికి అమలు చేయాలని కానీ నేడు వలస కార్మికులకు సంక్షేమ పథకాలు అందక చాలా దురబర పరిస్థితి ఎదుర్కొంటున్నారని, వారు చేసిన కష్టం ఇంటి అద్దెలకే సరిపోవటం లేదని కావున వలస కార్మికులందరికీ డబల్ బెడ్ రూములు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి పాలకులు అనుసరిస్తున్న విధానాలతో ప్రజల సంపద మొత్తము మూడు శాతం జనంలో 70 శాతం సంపద పోగైందని పైగా వారికే ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నారని అన్నారు, ఆ మూడు శాతం ప్రజలపై అదనపు పన్నులు వేసి పేదలుగా ఉన్న 50 శాతం ప్రజలకు రాయితీలు అందచేయాలని, విద్యా, వైద్యం ఉచితంగా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు విద్యా వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని కావున ప్రజలందరికీ ఉచిత విద్య వైద్యం సౌకర్యాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడలు రద్దుచేసి కార్మికుల ప్రయోజనకరంగా ఉన్న చట్టాల నీటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, ఏదుల గోవిందు, బాలయ్య, లాలూ నాయక్, దుర్గారావు, అజయ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శైలజ ఈశ్వరకు ఆంగ్లంలో పీహెచ్‌డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమాని టీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) ఆంగ్లం, ఇతర భాషల విభాగం పరిశోధక విద్యార్థిని శైలజ ఈశ్వర డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'అనితారావు బాదామి, ఉమా పరమేశ్వరన్ యొక్క ఎంపిక చేసిన నవలల్లో డయాస్పోరిక్ థీమ్ ల అధ్యయనం' అనే అంశంపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న జీఎస్ హెచ్ఎస్ ఆంగ్లం, ఇతర భాషల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి. జోసెఫ్ జయకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ ఈశ్వర సిద్ధాంత వ్యాసం ప్రఖ్యాత దక్షిణాసియా-కెనడియన్ రచయితల రచనలలో డయాస్పోరా యొక్క సూక్ష్మ సాంస్కృతిక, మానసిక కోణాలను పరిశీలిస్తుందని తెలిపారు. ఈ అధ్యయనం స్థానభ్రంశం, గుర్తింపు, సాంస్కృతిక సంకరత, నోస్టాల్జియా, అంతర్-తరాల సంఘర్షణ వంటి ఇతివృత్తాలతో విమర్శనాత్మకంగా నిమగ్నమై, వలస రాజ్యాల అనంతర, డయాస్పోరిక్ సైద్ధాంతిక చట్రాల ద్వారా తాజా అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ శైలజ వైవా వోస్ పరీక్షను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డి. మురళీ మనోహర్ సమక్షంలో నిర్వహించినట్టు తెలిపారు.డాక్టర్ శైలజ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన ఆధారిత ఆవిష్కరణలకు మద్దతు ఇస్తూ, పరిశోధక విద్యార్థులు తమ రంగాలను అన్వేషించడానికి, కొత్త వాటిని సృష్టించడానికి, అర్థవంతంగా సహకరించడానికి ఒక శక్తివంతమైన వాతావరణాన్ని గీతం పెంపొందిస్తోందని తెలియజేశారు.



# అభినందన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు పీవీ శ్రీనివాస్ ను తెలంగాణ జన సమితి నేతలు కలిసి అభినందించారు. అబిడ్స్ లోని మోజంజాయి మార్కెట్లో గల సమాచార శాఖ కార్యాలయంలో పూల బొకే ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య మాట్లాడుతూ పి వి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమించడం అభినందనీయమని అన్నారు. పివి శ్రీనివాసులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బీసీ జన సమితి అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, లక్ష్మణ్, కోశాధికారి సురేష్ కుమార్, నాయకులు అనిల్ సేల్, కెవి తదితరులు పాల్గొన్నారు. గ్రేటర్ ఇన్ఫ్రా నేతృత్వంలో గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమామ్ నూతనంగా నియమితులైన కమిషనర్ పీవీ శ్రీనివాస్ ను అభినందించారు. సంస్థ కార్యాలయంలో పూల బొకే ఇచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ సీనియర్ డైరెక్టర్లు చింతరెడ్డి వీరారెడ్డి, సయ్యద్ కాసిఫ్ తదితరులు ఉన్నారు.

# టిఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా గుండ్రెడ్డి రమాదేవి నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జాతీయ బిసి మహిళ సంక్షేమ సంఘం కన్వీనర్ మరియు బిసి జాతీయ మహిళా ఉత్తమకారిణి శ్రీమతి గుండ్రెడ్డి రమాదేవి తెలంగాణ మేధావుల ఫోరం ( టి ఎం. ఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఎంపిక చేసినట్టు టి ఎమ్ ఎఫ్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ తెలిపారు. ఫోరం కార్యవర్గ సమావేశంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. . రమాదేవి క్రీడలలో ఎన్నో బహుమతులు గెలిచారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎం ఏ, ఎం ఫిల్ పూర్తి చేసి పి హెచ్ డి చేస్తున్నారు. క్రీడలలో ఎన్నో అవార్డులు బహుమతులు గెలుచుకున్నారు. త్రోబల్, జోడులలో విద్యార్థులకు ఎన్నో క్రీడా శిక్షణ తరగతులు నిర్వహించారు.

గత 25 సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం ఉద్యమకారునిగా సేవలందిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సమయంలో రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా, మహిళా హక్కులు, మహిళ సాధికారత, మహిళ రిజర్వేషన్లు అంశాలపై జాతీయస్థాయిలో అనేక పోరాటాలు చేశారు. భరతనాట్యంలో మంచి కళాకారునిగా అనేక అవార్డులు అందుకున్నారు. రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా విధులు నిర్వహిస్తూ మహిళలకు ఉచిత ఉపాధి, శిక్షణ తరగతులు నిర్వహించి ఉత్తమ పారిశ్రామికవేత్తగా అనేక సంస్థల ద్వారా ఎన్నో పురస్కారాలు పొందారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక మహిళా సంస్థలకు మార్గదర్శకాలుగా ఉండి వారి సంక్షేమ, అభివృద్ధి కొరకు నిరంతరం సేవలందిస్తున్నారు. శాంతి, పర్యావరణ పరిరక్షణ, మహిళా హక్కులపై ఎన్నో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవికి వివిధ విద్యార్థి, యువజన,మహిళా, విద్యావేత్తలు డాక్టర్లు, ఇంజనీర్లు సంఘాలు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, ముందుండి నిరుపేదలకు సేవలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ మేధావులు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజు నారాయణ ముదిరాజ్ కు మరియు కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.


## అంతర్జాతీయ ప్రమాణాలతో న్యాయ విద్యను అందించనున్న అమృత విశ్వవిద్యాలయం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అమృత విశ్వ విద్యా పీఠం నూత నంగా అంతర్జాతీయ న్యాయ విద్యా పాఠశాలను ప్రారం భించింది. విద్యా సంవత్సరం 2025%-%26కి ప్రవేశ ప్రక్రియ ఇప్పటికే ప్రారం భమైంది. తమిళనాడులోని కోయంబత్తూరులో ఏర్పాటు చేసిన ఈ నూతన న్యాయ విద్యా సంస్థ ఐదు సంవత్సరాల సమిష్టి డిగ్రీ పాఠ్యక్రమాలను అందించనుంది. ముఖ్యంగా, కళా-న్యాయశాస్త్రం బి. ఎ., ఎల్.ఎల్. బి లో సమిష్టి డిగ్రీ మరియు వాణిజ్య-న్యాయశాస్త్రం బి. బి.ఎ., ఎల్. ఎల్. బి లో సమిష్టి డిగ్రీ పాఠ్యక్రమాలు అందుబాటులోకి తీసుకు రాబోతున్నారు. ఈ కోర్సుల ద్వారా విద్యార్థులకు భారతీయ న్యాయ వ్యవస్థతో పాటు ఇతర దేశాల న్యాయ వ్యవస్థలపై సవివర అవగాహన కలుగుతుంది. భారతీయ చట్టాలు మరియు ప్రపంచ న్యాయ వ్యవస్థల తులనాత్మక అధ్యయనం ఇందులో భాగంగా ఉంటాయి. న్యాయ, పాలన, విధాన రూపకల్పన వంటి రంగాల్లో విద్యార్థులు తగిన నైపుణ్యాలను పొందేందుకు వీలుగా పాఠ్యప్రణాళిక రూపొందించారు. విద్యార్థులకు న్యాయ వాదన అనుభవం కలిగించే తీర్పు అభ్యాసాలు, న్యాయ సహాయ కేంద్రాలు, శిక్షణ కార్యక్రమాలు, పరిశ్రమల అనుభవజ్ఞులు వంటి అనేక ప్రయోగాత్మక అవకాశాలు అందించనున్నారు. విదేశీ విశ్వవిద్యాలయాల భాగస్వా మ్యంతో ఈ కోర్సులు అమలవుతాయి. సంస్థలోని పరిశ్రమ సంబంధ విభాగం విద్యార్థులకు ఉపాధి అవకాశాల కల్పనలో సహకరిస్తుంది.భారతదేశం మరియు ఇతర దేశాల నుండి అనుభవజ్ఞులైన బోధకులు ఈ కోర్సులకు మార్గనిర్దేశనం చేయనున్నారు. విద్యార్థులకు ప్రగతిశీల విద్యా వాతావరణం అందించేందుకు అమృత విశ్వవిద్యాపీఠం కృషి చేస్తోంది. ప్రవేశాల కోసం దరఖాస్తులు అధికారిక వెబ్‌సైటు ద్వారా అందుబాటులో ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులకు విద్యాసహాయ పథకాలు కల్పించనున్నారు.దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో తొమ్మిది శాఖలతో విస్తరించి ఉన్న ఈ విశ్వవిద్యాలయం, విద్యా మరియు పరిశోధన రంగాల్లో అగ్రగామిగా ఎదుగుతోంది. జాతీయ స్థాయిలో ఏ ప్లస్ ప్లస్ ప్రమాణాన్ని పొందిన ఈ విశ్వవిద్యాపీఠం, ప్రపంచ స్థాయిలోనూ గుర్తింపు పొందింది. 2024 సంవత్సరానికి గాను ప్రపంచ ప్రతిష్ఠాత్మక శ్రేణీకరణలో 81వ స్థానంలో నిలిచింది.అమృత విశ్వవిద్యాపీఠానికి రెండు యునెస్కో పీఠికలు ఉన్నాయి స్థిరమైన అభివృద్ధి కోసం అనుభవాత్మక విద్య మరియు లింగ సమానత్వం కోసం. హార్వర్డ్, ఆక్స్ఫర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలతో 500 కంటే అధిక భాగస్వామ్యాలతో పని చేస్తోంది. ఈ విశ్వవిద్యాలయాన్ని మాత అమృతానందమయి దేవి స్థాపించారు. మానవీయ విలువలతో కూడిన విద్యా విధానంతో సమాజానికి సేవలందిస్తూ ముందుకు సాగుతోంది.

# 28 బార్లకు దరఖాస్తుల ఆహ్వానం..

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ 28 (2బి) బార్లకు దరఖాస్తులకు ఆహ్వానానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో 24బార్లకు, మహబూబ్‌నగర్,బోధన్, నిజామాబాద్,సరూర్‌నగర్ జల్‌పల్లి మ్యున్సిపాలిటీలో ఒక్కొక్క బార్‌కు దరఖాస్తులను ఆహ్వానించింది. గతంలో 2బి బార్లకు పిలిచిన దరఖాస్తులతో బార్ ల్యైసన్స్ పొంది ల్యైసన్స్ ఫీజ్ లు చెల్లించక పోవడం,ఇతర కారణాలతో రద్దు చేయబడిన 16 బార్లకు, 2బి బార్ల ల్యైసన్స్‌లు పొంది 90 రోజుల్లో అవసరమైన డాక్యుమెంటేషన్, ఫీజులు చెల్లించకుండా బార్ల నిర్వహణకు ముందుకు రాని 12 బార్లను తిరిగి పునరుద్దరణ కోసం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ప్రతి దరఖాస్తు ఫారం రుసుం రూ.లక్షగా ఖరారు చేశారు. దరఖాస్తులతో పాటు రూ.లక్షను డి.డి. చెల్లించాల్సి ఉంటుంది. డి.డి.రూపంలో చెల్లించిన డబ్బు నాన్ రిఫండబుల్ గా (తిరిగి చెల్లించడం లేకుండా) ఎక్సైజ్‌శాఖ నిర్దేశించింది. 2బి బార్లకు పిలిచిన దరఖాస్తుల ఆహ్వానంలో 28 బార్లకు ఒక్కొక్కరు ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చునని, జీహెచ్ఎంసీ తోపాటు ఇతర మునిసి పాలిటీల్లోని 2బి బార్లకు ఎవ్వరైనా దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. డి.డి.లతో పాటు



Annexure Showing the details of Notification of 2B Bars

| Sl.No. | Name of the municipality / municipal corporation / ULB | Excise Division | BET slab as per population (Rs. in lakhs) | Number of bars notified |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | GHMC | Hyderabad, Rangareddy and Medak | 40.00 | 24 |
| 2 | Jalpally | Rangareddy | 42.00 | 1 |
| 3 | Mahabubnagar | Mahabubnagar | 42.00 | 1 |
| 4 | Nizamabad | Nizamabad | 42.00 | 1 |
| 5 | Bodhan | Nizamabad | 42.00 | 1 |
| | Total | | | 28 |

దరఖాస్తులను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయం,హైదరాబాద్, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ కార్యాలయాల్లోను మిగిలిన అయా ప్రాంతాల్లో దరఖాస్తులను అందించాల్సి ఉంటుందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. %�uస్త్రఎషశ్రీ. ఎవశ్రీఖఅస్త్రుఖు స్త్రశీజ. అఅ% సైట్ ద్వారా దరఖాస్తుల నమూనా, నియమ నిబంధనలు ఉంటాయి. 2బి బార్లకు ద%-%రఖాస్తులను ఈ నెల 15 నుంచి జూన్ 6 తేదీ వరకు స్వీకరించబడుతాయని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

## వార్షిక సంవత్సరంలో 25,000 మిలియన్ల ఆదాయ మైలురాయి దాటిన శక్తి పంప్స్




సోమాజిగూడ, మేజర్ న్యూస్ : శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గణనీయమైన వృద్ధిని సాధించినట్లు సంస్థ ఓ ప్రకటన లో తెలిపారు. 2025 వ సంవత్సరానికి కంపెనీ ఆదాయం 83.6% పెరిగి రూ. 25,162 మిలియన్లకు చేరగా, నికర లాభం 188.2% వృద్ధితో రూ. 4,084 మిలియన్లు నమోదు చేసింది. కంపెనీ చైర్మన్ శ్రీ దినేష్ పాటిదార్ పేర్కొనడంతో, దేశీయ మరియు ఎగుమతి మార్కెట్లలో బలమైన ప్రదర్శన, ఆపరేషన్‌లలో సామర్థ్యం పెరగడం వృద్ధికి దోహదం చేశాయని తెలిపారు. ఎగుమతులు 52.7% పెరిగి రూ. 4,368 మిలియన్లు కాగా, 2024లో 178గా ఉన్న స్వీకరించదగిన రోజులు ఈ సంవత్సరం లో 152కు తగ్గాయి.

రూ. 16,546 మిలియన్ల ఆర్డర్ బుక్‌తో పాటు మహారాష్ట్ర, రాజస్థాన్, హర్యానా, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల నుండి వచ్చిన కొత్త ఆర్డర్లతో కంపెనీ రానున్న ఆర్థిక సంవత్సరం లో మరింత వృద్ధికి సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సోలార్ పథకాలు కంపెనీకి భారీ అవకాశాలను అందించడమే కారణమని సంస్థ చైర్మెన్ పేర్కొన్నారు.

## సూర్యాపేట డీఎస్పీ ఇంట్లో ఏసీబీ సోదాలు

- అక్రమ మందు గుండ్లు సామాగ్రి పట్టివేత
- హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

హయత్ నగర్, మేజర్ న్యూస్:

ఓ కేసు విషయమై సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీగా పనిచేస్తున్న కొండం పార్థ సారథి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బాగ్ హయత్ నగర్ పరిధిలోని దత్తాత్రేయ నగర్ నివాసంలో జరిపిన సోదాల్లో అక్రమ మందుగుండు సామాగ్రి బయటపడటం సంచలనం రేపింది. ఏసీబీ, పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండలోని ఏసీబీ అధికారులు నమోదు చేసిన ఓ కేసులో కొండం పార్థ సారథి ఇంట్లో రోగాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారులకు అక్రమంగా నిల్వ ఉంచిన మందుగుండు సామాగ్రి లభ్యమైంది. ఈ అక్రమ మందుగుండు సామాగ్రిని గుర్తించిన నేపథ్యంలో హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో కొండం పార్థ సారథిపై మరో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## స్వామి నారాయణ గురుకుల్ స్కూల్ సత్తా..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సీబీ యస్ఈ 10 వ తరగతి ఫలితాలలో శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ డే స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ చౌరస్తా పరిధి లో ఉన్న శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ డే స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో మరోసారి ప్రభంజనం సృష్టించారని పాఠశాల యాజమాన్యం డే స్కూల్ ఇన్చార్జి హరివల్లభ దాస్ స్వామీజీ మరియు ప్రిన్సిపాల్ శ్రీహర్ష గౌతమ్ నాయుడు తెలిపారు.ఈశుభ సందర్భంగా డే స్కూల్ ఇన్చార్జి హరివల్లభ దాస్ స్వామీజీ మాట్లాడుతూ ప్రకటించిన ఫలితాల్లో భాగంగా

పాఠశాల ప్రథమ స్థానంలో విద్యార్థి %వీ%.హర్ష దీప్ 98.80% మార్కులుద్వితీయ స్థానంలో %జ%.షణ్ముఖ శ్రీకర్ 97.00% మార్కులు , తృతీయ స్థానంలో %+%.రిషికేష్ 96.80% మార్కులు, మరియు జయదేవ్ 96.80% స్థానంలో నిలిచి రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారని తెలిపారు. ఈ సంవత్సరం కూడా 100% ఉత్తీర్ణతతో పాటు 23 మంది విద్యార్థులు 90%. 45 మంది విద్యార్థులు 80%.70 మంది విద్యార్థులు 70% పర్సంటేజ్ లు విద్యార్థులు సాధించారని తెలిపారు.

## బీమా రంగంలో అడుగు పెట్టిన అపోలో

## త్వరలో 'హెల్త్-ఫస్ట్ క్రెడిట్ కార్డ్' విడుదల



హైదరాబాద్, మేజర్ న్యూస్: నాణ్యమైన ఆరోగ్య సేవలు మరింత మందికి అందించాలన్న లక్ష్యంతో బీమా రంగంలో అడుగు పెట్టామని అపోలో హెల్త్‌కో సీఈఓ మాధివనన్ బాలకృష్ణన్ తెలిపారు. బుధవారం బంజారా హిల్స్ లో ఉన్న తాజ్ కృష్ణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అపోలో హెల్త్‌కోకు చెందిన అపోలో 24ఎ7 ఇప్పుడు ఇన్సూరెన్స్ రంగంలో కూడా సేవలు అందించనుందని, త్వరలోనే హెల్త్, లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులోకి రానున్నాయన్నారు. రాబోయే రెండు నెలల్లో 12 బీమా సంస్థల నుంచి బీమా ఉత్పత్తులను ప్రారంభించాలని యోచిస్తున్నామన్నారు. ప్రతి ప్లాన్ అపోలో ప్రత్యేక ప్రయోజనాలతో ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఓపీడీ (ఔట్‌పేషెంట్) కవరేజ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామన్నారు. మొదటి ఏడాదిలో రూ.80 కోట్ల ఆదాయం లక్ష్యంగా, భారతదేశపు మొదటి 'హెల్త్-ఫస్ట్ క్రెడిట్ కార్డ్' త్వరలో విడుదల కానుందని చెప్పారు. ముందస్తు ఆరోగ్య పరీక్షలను ప్రోత్సహించేందుకు 'అల్టిమేట్ హెల్త్ ఛాలెంజ్' ప్రారంభించామని తెలిపారు. తెలంగాణలో అపోలో 24ఎ7 విస్తరణకు హైదరాబాద్ కీలక కేంద్రంగా ఉందన్నారు. సాంకేతికత ద్వారా ఆరోగ్య సేవలను అందుబాటులోకి తేవడానికి కట్టుబడి ఉన్నామన్నారు.డాక్టర్ కన్సల్టేషన్లు, డయాగ్నొస్టిక్స్, మెడిసిన్ డెలివరీ, వెల్‌నెస్ వంటి సేవలను సమగ్రంగా అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 900 పైగా అపోలో ఫార్మసీ స్టోర్లు కలవన్నారు. ఈ సందర్భంగా అపోలో హెల్త్‌కో సీఈఓ మాధివనన్ బాలకృష్ణన్ మాట్లాడుతూ, తెలంగాణ మా డిజిటల్ హెల్త్‌కేర్ వ్యూహంలో కీలకమన్నారు.ఈ ప్రాంతంలోని ప్రజలకు టెక్నాలజీ పరిజ్ఞానం, మొబైల్ వినియోగం ఎక్కువ నాణ్యమైన, తక్కువ ఖర్చుతో కూడిన ఆరోగ్య సంరక్షణకు ఉత్తమ అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు.ఆరోగ్య సంరక్షణ ఖర్చులు తగ్గించడం, చెల్లింపుల సౌలభ్యాన్ని పెంచడంలో భాగంగా అపోలో 24ఎ7 భారతదేశపు మొదటి 'హెల్త్-ఫస్ట్ క్రెడిట్ కార్డ్' త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## అబాట్ ఆధ్వర్యంలో.. భారత్‌లో టాక్టిఫ్లెక్స్

## సెన్సార్ ఎనేబుల్డ్ అబ్లేషన్ కాథెటర్ పరిచయం

హైదరాబాద్, మేజర్ న్యూస్: అసాధారణ గుండె లయ (చప్పుడు) చికిత్స కోసం భారత్‌లో టాక్టిఫ్లెక్స్ సెన్సార్ ఎనేబుల్డ్ అబ్లేషన్ కాథెటర్ పరిచయం చేశామని అబాట్ ఎలెక్ట్రోఫిజియాలజీ వ్యాపార విభాగం ఆసియా పసిఫిక్ స్ట్రాటజీ డైరెక్టర్ హెన్రీ చెంగ్ తెలిపారు. ఇది ప్రపంచంలో మొట్టమొదటి అబ్లేషన్ క్యాథెటర్ అన్నారు. దీని ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఫ్లెక్సిబుల్ ఎలక్ట్రోడ్ టిప్, కాంటాక్ట్ ఫోర్స్ సెన్సింగ్ టెక్నాలజీతో రూపుదిద్దబడిందన్నారు. ఆట్రియల్ ఫైబ్రిలేషన్ బాధపడుతున్న రోగులకు ఉపయోగపడుతుందన్నారు. ఎన్‌సైట్ ఎక్స్ ఎక్స్ ఈపీ సిస్టమ్‌తో ఉపయోగించినప్పుడు వైద్యులు గుండె లోపల చేసే ప్రక్రియను స్పష్టంగా గమనించగలుగుతారన్నారు. దీంతో చికిత్సలో కచ్చితత్వం, సమయ పొదుపు, రోగుల భద్రత మెరుగవుతుందన్నారు. మన గుండె ప్రతి స్పందనకు ఒక ఎలక్ట్రికల్ సిగ్నల్‌తో ప్రారంభమవుతుందని తెలిపారు. కానీ ఎలక్ట్రికల్ వ్యవస్థ సరిగా పని చేయకపోతే గుండె లయ అసాధారణంగా మారుతుందన్నారు. దీన్ని అరిత్మియా అంటారన్నారు. కార్డియాక్ అబ్లేషన్ అనేది గుండె రుగ్మతలకు చేసే మినిమల్ ఇన్వేసివ్ చికిత్స అన్నారు. ఈ ప్రక్రియలో వైద్యుడు రక్తనాళం ద్వారా క్యాథెటర్ అనే పొడవైన దిశ మార్చగల ట్యూబ్‌ను గుండెకు పంపుతారన్నారు. తర్వాత డయాగ్నొస్టిక్ పరికరాల సహాయంతో చికిత్స చేయాల్సిన గుండె భాగాన్ని గుర్తిస్తారన్నారు. ఆ లక్ష్య భాగానికి ఎనర్జీ అప్లై చేసి చిన్నపాటి గాయాలు (స్కార్లు) సృష్టిస్తారన్నారు. ఇవి తప్పుగా ప్రసరిస్తున్న ఎలక్ట్రికల్ సంకేతాలను అడ్డుకుంటాయన్నారు. ఈ సందర్భంగా అబాట్ ఇండియా ఎలెక్ట్రోఫిజియాలజీ బిజినెస్ కంట్రీ మేనేజర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎన్‌సైట్ ఎక్స్ ఈపీ సిస్టమ్‌తో కలిసి టాక్టిఫ్లెక్స్ ఉపయోగించినప్పుడు వైద్యులు గుండెలో చికిత్స అవసరమైన ప్రాంతాలను కచ్చితంగా మ్యాప్ చేసి గుర్తించగలుగుతారన్నారు. ఇతర క్యాథెటర్లతో పోల్చితే, టాక్టిఫ్లెక్స్‌కు ప్రత్యేకమైన లేజర్ కట్ నమూనాతో రూపొందించిన టిప్ డిజైన్ ఉంటుందన్నారు. ఇది గుండె గోడను తాకినప్పుడు వంపు తిరుగుతుందన్నారు. దీని వల్ల చికిత్స చేయాల్సిన భాగానికి ద్రవం సరఫరా చక్కగా జరుగుతుందన్నారు. క్యాథెటర్ గుండె లోపల స్థిరంగా ఉండటానికి సహాయపడుతుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 3.7 కోట్ల మంది పైగా ఆట్రియల్ ఫైబ్రిలేషన్ (ఏఎఫ్‌ఐబీ) తో జీవిస్తున్నారని తెలిపారు. ఈ సంఖ్య 2050 నాటికి రెట్టింపు అవుతుందని అంచనా అన్నారు. ప్రతి సంవత్సరం మరో 50 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రకారం.. భారతదేశంలో ఆట్రియల్ ఫైబ్రిలేషన్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయన్నారు. పాశ్చాత్య దేశాలతో పోలిస్తే తక్కువగానే ఉన్నాయన్నారు. భారతదేశంలో నిర్వహించిన పలు అధ్యయనాల్లో దీని వ్యాప్తి 0.1 శాతం నుంచి 1.6 శాతం వరకు నమోదైందన్నారు. ఈ అధ్యయనం ప్రకారం.. ఏఎఫ్‌ఐబీ చికిత్సలో ఇది త్వరగా, భద్రంగా గాయాల (లెషన్ల)ను సృష్టించి, 99 శాతం పైగా శస్త్రచికిత్స విజయాన్ని చూపించిందన్నారు.

# 28న వనపర్తిలో "జనభేరి" బహిరంగ సభ




- బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో పోస్టర్ ఆవిష్కరణ
- ప్రజా సమస్యల పరిష్కారం...హక్కుల సాధనే మా లక్ష్యం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "జనభేరి" పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ వెల్లడించారు. ఈమేరకు బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు.వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు .సమగ్ర కుల గణన చేపట్టి,బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోటూరి రవీందర్,వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, దేవర శివ,అంజన్న యాదవ్, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, చెలిమిల్ల రామన్ గౌడ్, నరసింహ యాదవ్, మట్టపల్లి అనిల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో ఫస్ట్ క్లాస్ విజయాలతో యూరో స్కూల్ హిటెక్





ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఇటీవల ప్రకటించిన సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో యూరో స్కూల్ హిటెక్ సిటీ విద్యార్థులు అదరగొట్టారు. ప్రతిభా ప్రదర్శనలో తమ స్థాయిని మరోసారి నిరూపించుకున్నారని పాఠశాల డైరెక్టర్ విష్ణు వందన తెలిపారు. 2024%-%25 విద్యా సంవత్సరానికి సంబంధించిన సీబీఎస్ఈ గ్రేడ్-10 పరీక్షల్లో ఈ పాఠశాలకు చెందిన అనేకమంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. ఇందులో సహనా బుర్లా 98.40 శాతం మార్కులతో మొదటి స్థానంలో నిలవగా, వినాయక్ ఐకత్ 97.60 శాతం మార్కులతో రెండో స్థానంలో, దగ్గుల వెంకట విద్యా రెడ్డి 97 శాతం మార్కులతో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ విజయాన్ని సమతుల్య అభ్యాస అనుభవాల ఫలితంగా అభివర్ణించారు. సాంకేతికత, విలువలతో కూడిన బోధన విధానాలు, శిక్షణ పొందిన అధ్యాపకులు, ప్రత్యేకంగా రూపొందించిన పాఠ్యాంశాలు ఈ విజయానికి తోడ్పడిన కీలక అంశాలుగా పేర్కొన్నారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, ఇతర సహపాఠ్య కార్యక్రమాలు, సహకార ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ప్రముఖ సీబీఎస్ఈ పాఠశాలల్లో యూరో స్కూల్ హిటెక్ ఒకటిగా కొనసాగుతోందని, ప్రపంచ స్థాయిలో పోటీతత్వానికి తగిన నైపుణ్యాలు విద్యార్థుల్లో రూపుదిద్దుతున్నామని వివరించారు.

# ప్రతిభ చాటిన ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు

### సంబరాలు జరుపుకున్న పాఠశాల యాజమాన్యం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆక్స్ఫర్డ్ పాఠశాల యాజమాన్యం 2024-2025 సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలలో తమ విద్యార్థులు సాధించిన విజయానికి పాఠశాల జరుపుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ కార్యక్రమం విద్యాపరంగా విజయం సాధించడానికి వ్యక్తిగత సవాళ్లను అధిగమించిన విద్యార్థుల స్థితిస్థాపకతను హైలైట్ చేసింది. ముఖ్యంగా, ఈ విడుదలలో ఇద్దరు విద్యార్థులు, నివృత్తి సంజీవ్ బహేటి మరియు రుషికా జక్కుల గురించి ప్రస్తావించారు, వారు పరీక్షలకు ముందు గణనీయమైన వ్యక్తిగత నష్టాలను ఎదుర్కొన్నారు. నివృత్తి పరీక్షలకు కొద్దిసేపటి ముందు తన తండ్రిని కోల్పోయింది, రుషికా తండ్రి పరీక్ష సమయంలో మరణించాడు. ఈ కష్టాలు ఉన్నప్పటికీ, ఇద్దరు విద్యార్థులు అద్భుతమైన పట్టుదల మరియు దృఢ సంకల్పాన్ని ప్రదర్శించి, వారి పరీక్షలలో విజయం సాధించారు. అంకితభావంతో కూడిన కూచిపూడి నృత్యకారిణి మరియు మార్షల్ ఆర్ట్స్ విద్యార్థిని అయిన రుషికా ప్రస్తుతం సైన్స్ స్ట్రీమ్ ను చదువుతోంది. ఈ స్ఫూర్తిదాయకమైన విద్యార్థులను సత్కరించడానికి ఒక ప్రత్యేక వేడుక జరిగింది. ఉపాధ్యాయులు, సహవిద్యార్థులు, శ్రేయోభిలాషులు వారి ధైర్యాన్ని అభినందించడానికి, వారి విజయాలను జరుపుకోవడానికి హాజరయ్యారు. పోలేపెద్ది లాస్య శ్రీకరి - 96.6%, హర్షిల్ రాహుల్ షా -



95.6%, బండారు వి ఎ అగస్త్య - 95%, శ్రేయాన్షా మెహతా - 94.2%, - 93.2%, అర్చిత్ చవాన్ -92.4%, భౌమిక్ ఎస్ వి ఎన్ ఎల్ నాయుడు- 91.8%, బలమైన -91.4%, కునాల్ సింగ్ - 91%, పప్పుల సాయి విదాత్- 91%, హైదరాబాద్ లో 45 సంవత్సరాలకు పైగా విద్యా నైపుణ్యంతో, ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ వ్యక్తిత్వం, విశ్వాసం మరియు కరుణను పెంపొందించే సమగ్ర అభ్యాసానికి కట్టుబడి ఉంది. విద్యా మరియు, సహ-పాఠ్య కార్యకలాపాలు, డిజిటల్ సాధనాలు మరియు జీవిత నైపుణ్యాలను మిళితం చేసి చక్కటి విధానం ద్వారా, పాఠశాల 'స్వయంగా సేవ' కంటే ఇతరుల సేవ మిన్న అనే నినాదంతో పాఠశాల విద్యార్థులను తీర్చి దిద్దుతుంది.ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ-ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్, ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది. పాల్గొన్నారు.

## సోమాడ్ వై2కే %-% 2000ల ఆరంభ దశా త్రోబ్యాక్ పార్టీ

హైదరాబాద్, మేజర్ న్యూస్: మీ జీవితంలో ఒక్కసారి జరగే వేడుక కోసం సిద్ధమవ్వండి! మన నగరంలోని హాట్ టెస్ట్ డైలీ బార్ మైండ్స్పేస్ సోషియల్, హైదరాబాద్లో మేము నిర్వహిస్తున్న ప్రత్యేక వై2కే పార్టీకి మీ అందరినీ ఆహ్వానిస్తున్నాము. మీ అస్తిత్వాన్ని 2000వ సంవత్సరం ఆరంభ కాలానికి తీసుకెళ్లే ఈ నోస్టాల్జిక్ వేడుకలో మీ స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి ఆనందించండి! పాటలు, డాన్స్ , ఫన్బీ రాత్రి పొడవునా, మాకు ఉన్న ఉత్తమ డీజేలు లేట్ 90లు మరియు ఎర్లీ 2000ల హిట్స్తో మిమ్మల్ని కాలంలో వెనక్కి తీసుకెళ్తారు. మాకరెనా, "లివిన్ లా విడా లోకా" పాటలతో మిమ్మల్ని మీరు గట్టిగా పాడుతూ, స్టెప్పులేసే విధంగా మిమ్మల్ని మీరు ఊహించండి!

డ్రెస్ కోడ్: వై2కే స్టైల్లో రండి!బెడాజిల్ జీన్స్, వెల్వెట్ ట్రాక్సూట్లు, మెటాలిక్ జంప్సూట్లు, బటర్ఫ్లై క్లిప్స్, ఫ్రాస్టెడ్ హెయిర్టిప్స్ %-% ఆ కాలానికి సంబంధించిన ఫ్యాషన్ను ఫాలో అవుతూ మీ బెస్ట్ లుక్ను చూపించండి.

ఫోటో బూత్ మజా: వై2కే థీమ్తో డెకొరేట్ చేయబడిన ఫోటో బూత్ను మిస్ అవద్దు! పెద్ద షేడ్స్, బ్లో అప్ బూమ్బాక్స్లు, పెద్ద సెల్ఫోన్లతో మీ నొస్టాల్జిక్ మధ్మరిపి క్షణాలను క్లిక్ చేయండి. ఇవెంట్ హైలైట్:మనం కొత్త మిలీనియంను జరుపుకుంటూ, 2000ల గ్లామర్కు ఘన నివాళి ఇవ్వబోతున్నాము. పాత జ్ఞాపకాలను తిరిగి గుర్తు చేసుకుంటూ, కొత్త మిత్రులతో మరొకసారి డ్యాన్స్ చేస్తూ వేడుక జరుపుకుందాం. లైన్ అప్: గౌరవ్ మెహతా, సమయం: రాత్రి 8:00 గంటలకు, తేదీ %ఢ% రోజు: మే 31, 2025 . శనివారం, స్థలం: మైండ్స్పేస్ సోషియల్, హైదరాబాద్.

# స్థానిక ఎన్నికల పోరుకు ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధం

- ఆప్ జాతీయ నాయకులూ, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే -మే 31న ఆప్ యాక్టీవ్ వాలంటీర్ల రాష్ట్ర స్థాయి సమావేశం - ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలని, ఈ మేరకు ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆప్ జాతీయ నాయకులూ, తెలంగాణ రాష్ట్ర బాద్యులు, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే సూచించారు. ఢిల్లీ ఆప్ కేంద్ర కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు - అనుసరించవలసిన వ్యూహాలు, పార్టీ బలోపేతం పై ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి, మహమ్మద్ సోహైల్ లాతో దిలీప్ పాండే చేర్చించారు. ఈ తెలంగాణాలోని అన్ని జిల్లాలలో ఆప్ శాఖలు బలంగా ఉన్నాయని, ఈసారి జెడ్.పి.టి.సి స్థానాలతోపాటు ఏం.పి.టి.సి, సర్పంచ్, వార్డ్ మెంబెర్ పదువులకు పోటీ చేయాలనీ దిలీప్ పాండే కోరారు. దేశానికి ప్రమాదకరంగా మారిన బీజేపీ ను తెలంగాణ లో చిత్తూ చేయాలనీ అన్నారు. తెలంగాణాలో ఆప్ కు కొంత పట్టు ఉన్న దానిని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీచేస్తామన్నారు. ఈ మేరకు రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందించిందని, స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ నెల మే 31 న ఆప్ యాక్టీవ్ వాలంటీర్లు రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఆప్ శ్రేణులు హాజరౌతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

# కవి రత్న పురస్కారం..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ తెలుగు రచయిత, అనువాదకుడు, కవి, సర్వ జన సాహితీ సామాజిక సేవా సంస్థ తెలంగాణ అధ్యక్షులు, మొహమ్మద్ అబ్దుల్ రషీద్ కు కవిరత్న జాతీయ ప్రతిభా పురస్కారం అందుకు న్నాడు. ఈనెల 10,11న వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు సంబరాల భాగంగా ఏలూరు పట్టణం లో సంస్థ చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు రెండు రోజులు కొనసాగాయి. అబ్దుల్ రషీద్ చేస్తున్న తెలుగు భాష సేవను గుర్తించి కవిరత్న జాతీయ ప్రతిభా పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాలకు చెందిన తెలుగు కవులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు కవి రత్న జాతీయ పురస్కారం అందజే సిన చైర్మన్ కత్తి మండ ప్రతాప్గారికి, కన్వీనర్ కొల్లి రమావతి కి, అధ్యక్షు రాలు ఈశ్వరీ భూషణం కి, ప్రధాన కార్యదర్శి పార్థసారథి కి మొహమ్మద్ అబ్దుల్ రషీద్ కృతజ్ఞ తలు తెలియ జేశారు.

# ప్రతీ సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క సామాన్యుడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన

కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రాక్షల్కర్ స్వప్న రూ.15000, తమ్మాలి నర్సింహా రూ.60,000, మహేష్ గౌడ్ రూ.60,000 ల చెక్కులు అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేద వారికి వరంగా మారిందాన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమనికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాహెబ్‌నగర్ జాతరలో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

## శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆంజనేయ స్వామి దివ్యాశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర రంగ రంగ వైభవంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని జాతరకు విచ్చేసే భక్తులందరికి ఆంజనేయ స్వామి కృపాకటాక్షాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీకృష్ణ, డివిజన్ బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్‌రావు, కొంగర మహేష్, చందుగౌడ్, నాగరాజుగౌడ్, శివశంకర్‌గౌడ్, రాజుగౌడ్, సిద్దేశ్వర్, మహేందర్‌రెడ్డి, రాజు, విజయ్, సురేష్‌కుమార్, నివాస్, బాలకృష్ణ, కిరణ్, దుర్గాప్రసాద్, వికాస్, చందు, మధు, సాయి, సోను తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి ప్రయాణ నేస్తం ఆర్టీసీ : మాజీ డిప్యూటీ మేయర్ శెనిగల ధన్ రాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేదవాడి ప్రయాణ నేస్తం ఆర్టీసీ అని, మౌలిక వసతుల కల్పనలో భాగంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని నిరుపేద విద్యార్థులు, లబ్ధిదారులు నగరంలోని సుదూర ప్రాంతాలను చేరుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆర్టీసీ అధికారులతో సమావేశమై

నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్దకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, అందులో భాగంగానే నేడు నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులను ఏర్పాటుచేసి ప్రారంభించడం జరిగిందని మాజీ డిప్యూటీ మేయర్ శెనిగల ధన్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద నుంచి వేవ్ రాక్ కు నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆర్టిసి బస్సులను నిజాం పేట్ కార్పొరేషన్ పరిధి మాజీ డిప్యూటీ మేయర్ శెనిగల ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రతినిత్యం ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తూ ఉంటారని తెలిపారు. ప్రజల అవసరం తగ్గట్టు మౌలిక వసతులు కల్పిస్తున్నారని తెలిపారు. అనంతరం మా సమస్యను తెలుసుకొని ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులు తలారి రాము, గోపాల్ నాయక్, సలీం, జావిద్, రామ్ రెడ్డి, విద్యా మోహన్, లక్ష్మి,జ్యోతి, కృష్ణవేణి, అజయ్ షా, భరత్ మహేష్, కాంతారెడ్డి, స్వామి శంకర్ నాయక్, రాజు, స్వరూప నందు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ దేవాలయ హుండీ లెక్కింపు



అమీర్ పేట,మేజర్ న్యూస్: అమీర్ పేట డివిజన్ పరిధిలోని బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం హుండీ 49 రోజులకు గానూ రూ.50,24,653 వచ్చినట్లు దేవస్థానం ఈఓ బి.కృష్ణ వెల్లడించారు. బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ విషయమై ఈఓ మాట్లాడుతూ సాధారణ హుండీల ద్వారా మొత్తం రూ.48,78,340-00 ఆదాయం రాగా, అన్నదానం హుండీ ద్వారా రూ.1,46,313-00 ఆదాయం వచ్చిందన్నారు.భక్తులు విదేశీ కరెన్సీని కూడా సమర్పించగా,వాటిలో అమెరికన్ డాలర్లు-77, దిర్హాములు-1, యూరోలు-230, సౌదీ దినార్లు-48 ఉన్నాయన్నారు. 11 గ్రాముల 761 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం, 02 కిలోల 185 గ్రాముల వెండిని కూడా భక్తులు హుండీలో వేశారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కె.సాయిబాబా గౌడ్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, దేవస్థానం సూపరింటెండెంట్, సిబ్బంది, భక్తులు, బ్యాంక్ ఆఫ్ బరోడా ఎస్ఆర్ నగర్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు.

# అమర జవాన్‌కు నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర జవాన్ మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. బుధవారం హయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా మాజీ మహిళ అధ్యక్షురాలు కల్లెం సుజాత రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. అంతకుముందు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి రాము నాయక్, ప్రకాష్, చరణ్ గౌడ్, మనోజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం జనరల్ సెక్రటరీ, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల వద్ద బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



సనత్ నగర్,మేజర్ న్యూస్: నేటి నుంచి సరస్వతి నది పుష్కరాలు ప్రారంభం కానున్నాయి.కాళేశ్వరం వద్ద భక్తులకు పుణ్యస్నానానికి ఏర్పాట్లను ప్రభుత్వ ఆధ్వర్యంలో చేశారు.అందుకు సంబంధించి సరస్వతి నది పుష్కరాలు- 2025 పోస్టరును రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ బుధవారం ఆవిష్కరించారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ నదీ స్నానానికి వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడొద్దన్నారు.పరిసరాల్లో బట్టలు ఉతకడం, వ్యర్థాలను వేయడం చేయొద్దన్నారు.భక్తులు పరిసరాలను శుభ్రంగా ఉంచి నది పవిత్రతను కాపాడాలని కోరారు.అదే విధంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాలుష్య నివారణకు, అనారోగ్యకర కారకాల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.భక్తులు వీలైనంత వరకు ప్రజా రవాణ వ్యవస్థను వినియోగించాలని విన్నవించారు.తద్వారా వాహనాల రద్దీతో పాటు కాలుష్యాన్ని కొంత వరకు నియంత్రించవచ్చని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# సాహెబ్‌నగర్‌లో ప్రారంభమైన జాతర

## ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిదిలోని సాహెబ్‌నగర్ గ్రామంలోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవం బుధవారం ప్రారంభమయింది. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ జాతర ప్రారంభోత్సవ కార్యక్రమలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సూర్య www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072